ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ జూలై నెల 27-వ తేదీ, ఆదివారము

కథానిక

విరాగం

శ్రీ వేముల వేంకట అప్పారావు

త్రాయారమ్మకు సంసారం మీద విరాగం కలిగింది. ముప్పైఏళ్ల జీవితంలోనే ఆమె నుదురుముడుతలు పడిపోయింది. అక్కడక్కడ తలవెంట్రుకలు తెల్లబడిపోయాయి. కళ్లల్లోని కాంతి తీర్థించిపోయింది. శరీరపటుత్వం కొంచెం సడలిపోయింది! ఒక్క మాటలో ఆమె జీవచ్ఛవంగా తయారైంది!

ఆమెకు తొమ్మిదేళ్లు సంవత్సరాల దాంపత్యజీవితమూ అర్థమూ భావమూ లేని పిచ్చలలో నీరసంగా, నిస్పృహనీయంగా కనిపిస్తోంది. తనలో మానవత్వాను పశించి పోతున్నట్టుగా ఆమె అనుకొని బాధపడసాగింది. ఆమె శూన్యాకాశంలోకి చూస్తో శూన్యంలోనే కాలం గడపసాగింది. ఆమెలో ఆనందం లేదు; ఉల్లాసం లేదు. ఇప్పుడామెకున్న దుఃఖానికికూడా అతీతమైపోయింది. దుఃఖాలు అనుభవించి అనుభవించి ఆమె హృదయం రాతైపోయింది. రాళ్ళల్లో చలనం వుండేదు. మార్దవత్వం వుండేదు. చైతన్యమూ ఏకోశనూ ఏదీవుండేదు!

ఆమె ఒక గ్రామకరణం కుమార్తె. ఓ ఎలిమెంటరీ బడిపంతుల్ని పెళ్లాడింది. అందువలన ఆమె అటు పుట్టింటవున్నప్పుడుకాని, యిటు అత్తవారింటవున్నప్పుడుకాని ఏమీ సౌఖ్యమను భవించలేకపోయింది. గొప్పగొప్ప ధనవంతులభార్యలనూ, కన్యలనూ చూచి లోటులు వేయడమూ, ఆకాశవీధుల్లో చిత్రవిచిత్రమైన ఊహాసౌధాలు—పువాదులులేని అంతఃపురాలు-నిర్మించడంలోఆమె అసాధ్యురాలు! కాని ఆమె కలలు కలలుగానే నిలిచిపోయాయి! ఆమెఊహాలు ఊహాలుగానే వుండిపోయాయి!

ఆమెకు జార్జెట్ చీరలంటే ప్రీతి. బంగారు వస్తువులంటే ఎంతో సరదా తనయింటిలో ఒక టేబిల్‌రేడియో వుండాలని ఎన్నాళ్లనుండో ఓ పుట్కంకవుండేది. కొంపలో కనీసం పాల్గుకుర్చీలైనా లేవు. రెండు టేబిలు బల్లలైనా లేవు. అందుచేత తనయింటికి ఎవరూ చుట్టాలూ, బంధువులూ రారు. ఒకవేళ వచ్చినప్పటికీ రెండుపూటలు తిరగకుండానే వెళ్లిపోతారు. ఆ యింటిలోని 'పెద్దమ్మ' తమ యిల్లిల్లోని 'చిన్నమ్మ'లను తిరిమితిరిమి కొడుతుందేమో అని ఆ బంధువులకు విపరీతమైన భయం!

ఆమెభర్త వలపైదేళ్ళ వయసులో యౌవనపుచురమావస్థలో వున్నాడు. అతడు బడిపంతులుగా ఇరవైయేళ్లు సర్వీసు చేసినప్పటికీ-సంపాదన శూన్యం! అతనిలో ఆశలూ ఏవీ లేవు. అతడు కర్మసిద్ధాంతంలోని రహస్యాలను తెలుసుకున్న రాజయోగి "వచ్చే! ఈ సంపదలు శాశ్వతమా? గొప్పగొప్ప మహారాజులూ చక్రవర్తులూ ఏం మూటకట్టుకపోగలిగారు? లక్ష్మి ఒకరు రిమ్మంటే వస్తుందా? పో! అంటే పోతుందా? ఎవరి తలవ్రాతవాళ్లది. అందరూ డబ్బుగలవాళ్లేవుంటే యిక డబ్బుకు విలువయెక్కడినుండి వస్తుంది? చీకటి అనేదున్నదోకటి వుండడంచేతనే కదా వెన్నెలకు అంతటి ప్రశస్తివచ్చింది?" అని అతడు తృప్తిపడుతుంటాడు.

ఈ రాజయోగిని చూచి చూచి తాయారమ్మకు సంసారం మీద విరాగం కలిగింది. ఈ సంసారబంధాన్ని తెంపుకుని ఏ కాశీకో, రామేశ్వరమో పోవాలని మొదట్లో అనుకుంది. కాని ఆ పని అంతగా నచ్చలేదు. ఆడది ఒంటరిగా బయటతిరగడం సంఘదృష్ట్యా, పౌరుషార్థికదృష్ట్యా అపచారమూ, అమర్యాదాస్పదమూ కనుక ఆమె తన కన్నవారింటికే పోవడానికి నిశ్చయించుకుంది.

ఆమెకు కలుగుకు పిల్లలు పెద్దవాడు రామం. వాడికిప్పుడు పదవఏడు. వాడిని గురించి ఆమెకేమీ చెంగలేదు. రెండవవాడు కృష్ణుడు. వాడికథయస్సు ఎనిమిది. వయస్సు కొద్దితక్కువే అయినప్పటికీ వాడు పెద్దవాడికంటే తెలివైనవాడు. వాళ్లికిద్దరికూ తనమీద కంటె తండ్రిమీదనే ఎక్కువ ఆపేక్ష. కనుక ఆమె వాళ్లను 'తండ్రిదగ్గరనే వుంచి, తక్కిన యిద్దరు పసివాళ్లినూ తనతో పుట్టింటికి తీసుకపోవాలని అనుకుంది. ఆ పసిపిల్ల లిద్దరూ ఆడపిల్లలు. లక్ష్మివయస్సు మూడేళ్లు. ఇప్పుడిప్పుడే తప్పటడుగులు వేస్తోంది. "అమ్మా! బా బా లు కొ చ్చా లు! బొంబలు తెచ్చాలు!" అంటోంది. అందరికంటే చిన్నది అనూరాధ. ఏణ్ణర్థం వయస్సు. స్వస్థకలది.

ఆరోజున ఆమెభర్త-దక్షిణామూర్తి తీరం అందుకున్నాడు. భార్య ఒక ఉపాడబిడ్డని అంచుమీద కూనవలసిందిగా భర్తను మరీమరీ ప్రాధేయపడి అడిగింది. అనురాధకు ఓ బెండి మొలత్రాడైనా కొని తీసుకరావలసిందిగా కోరింది. దక్షిణామూర్తి బజారుకే వెళ్ళలేదు. మ్యునిసిపల్ ఆఫీసులో 'కాషియర్' దగ్గర తీరం అందుకుని పరాపరీ యింటికే వచ్చేశాడు. తీరంలో పశౌనికైనగా అప్పులవాళ్లకు అర్పణం చేయాలనివచ్చింది! పాపం!

భార్యాభర్తలమధ్య 'రగడ' ప్రారంభమయింది. ఈ రగడ రొప్పుదూ వున్నదే! కాని, ఆరోజు కాస్త శ్రుతిమించి రాగానపడింది. భర్తకేకలతో, భార్య ఎక్కిళ్లతో యింటే పైకప్పుమీదికి లేచిపోతుందా అన్నంతి శబ్దం పుట్టింది. ఆ కేకలూ, ఎక్కిళ్లూ యిరుగుపొరుగువాళ్లు విని సహించలేకపోయారు. వాళ్లు వచ్చి దక్షిణామూర్తిని" ఏమండీ! తోలా ఇదేవా పద్ధతి! అదేనిటండీ! ఆముత్తయిదువును అలా సాధిస్తారెందుకూ? తప్పకాదూ? 'కలకంఠి కన్నీరొలికిన పిరి యింటనుండ కొల్లదు సుమతీ!' అన్నారు. ఆడదాన్ని 'ఉసూరు' మనిపించడం మనకు శ్రేయస్సుకాదు." అని నచ్చచెప్పి ఎవరియిళ్లకు వాళ్లు పోయారు.

దక్షిణామూర్తికి కోపం తలమునిగి కాటిప్రమాణంగావచ్చింది. ఓ దుడ్డుకర్రతో ఆమెను దేహశుద్ధి చేశాడు! ఆ రాత్రికి ఎవరూ భోజనం చెయ్యలేదు. అసలామె వండనేలేదు. తత్ఫలితంగా అన్నమూ వున్నమూ తెలీని పసిపిల్లలకు కాటిరాత్రి కేవరాత్రి అయింది. భార్యాభర్తలు ఎడముఖం పెడముఖం పెట్టుకొని, మనస్సుల్లోనే ఒకళ్ళను మరొకరు ఖూనీచేస్తూ ఆ రాత్రి గడపారు.

తెల్లవారింది. త్వరత్వరగా ముఖం కడుక్కొని, స్నానంచేసి, బట్టలు వేసుకొని, యిన్ని కాఫీనీళ్ళయినా పుచ్చుకోకుండానే దక్షిణామూర్తి బడిలోకి వెళ్లిపోయాడు పెద్దకొడుకుతండ్రి దగ్గర బడిలో శిష్యుడు. కనుక అతడు కూడా తండ్రిని అనుసరించాడు.

తాయారమ్మ మనస్సు విప్లవపందాత్రోక్కింది. ఆమెలోని స్త్రీత్వం విజృంభించింది. "స్త్రీ భావిపకాదు. యంత్రంకాదు. రాతిబొమ్మ కాదు. స్త్రీకూడా మనిషే! స్త్రీకి కూడా మనస్సూ, అంతరాత్మవున్నాయి. ఈ పురుషరాక్షసుల యినుపపాదాల క్రింద ఎన్నాళ్లీ స్త్రీలోకం తన సర్వస్వాన్నీ 'పురుషార్పణం' చెయ్యగలదు? ఊహూ! లాభంలేదు. ఆయన (అంటే తనభర్త) ధోరణి ఏమీ బాగాలేదు. నేనెందుకూ పనికిరాని దద్దమ్మనని, పెద్దమ్మనని ఆయనలో ఓ దురభిప్రాయం బాగా బలిసికూర్చుంది. సంసార నాటకరంగంమీద స్త్రీ పాత్రకు ఎటువంటి ప్రాముఖ్యతవుందో ఆయనకు ఓసారి ఋజువుచెయ్యాలి! నేను నాపుట్టింటికిపోయి కొంతకాలంపాటు కనీసం రెండుమూడు నెలలైనా-వుంటేనే తప్ప ఆయనకు నా అవసరం ఎలాంటిదో బోధపడదు. అంతే!" అనుకొని గబగబ కలమూ కాగితమూ అందుకొని భర్తకు ఓ పుత్తరం వ్రాసింది.

"భర్తగారికి నమస్కారములు! నేను పసువును కాను. శిలా ప్రతిమను కాను నేనూ మనిషినే! మీ హింసా ప్రవృత్తికీ, దౌర్జన్యచర్యలకూ నేనిక బలికాలేను. మీరు బయటకు వల్లెవెట్టు సంపాదించడంవలన మీకు మీరెగొప్పవారని అనుకుంటున్నారేమో! సంసారంలో గృహయజమాని ఎలాంటివాడో గృహలక్ష్మికూడా అంతటి ప్రాముఖ్యతకలవ్యక్తి! మీకీ పత్రాన్ని ఋజువు చేయాలని నిశ్చయించుకున్నాను. కొంతకాలం పుట్టింటవుంటాను. మీకు మీరై వాదగ్గరకువచ్చి మీ పూర్వపు దురభిప్రాయాలను మార్చుకున్నట్టు నాకు తెలిస్తేగాని నేను తిరిగి మీవద్దకురాను. పసిపిల్లల నిద్దరినీ నాతో తీసుకపోతున్నాను.

"శెలవు, తాయారమ్మ."

ఉత్తరం ముగించి, రెండవకొడుకైన కృష్ణుడిచేతికిచ్చి "బాబూ! ఈ పుత్తరం నాన్నగారికివచ్చిన వెంటనే యివ్వు. నేను ఆ పైవీధికివెళ్లి త్వరలోనే తిరిగివస్తాను" అని వాడిచేతిలో ఓ అర్థణావుంచింది. వంటిపిల్లను దంకకెత్తుకుని, మూడవపిల్లను నడిపించుకుంటూ, బస్సుస్టాండుకువెళ్లి బస్సులో లక్ష్మీపురం-తన పుట్టింటికి వెళ్లిపోయింది.

తెలవితెలంపుగా, హఠాత్తుగా వచ్చిన కూతుర్ని చూచి ఆమెతల్లిదండ్రులిద్దరూ ఆశ్చర్యపోయారు; సంతోషించారు! ఆమెఅన్న వాసుదేవరావు, వదినె జానకీ అందరూ ఆనందించారు. "నువొస్తూ కాస్త వచ్చావే మిటీ! అదీ ఓ పుత్తరమా, కబురో లేకుండా ఆకస్మాత్తుగా వచ్చావ్! మీ ఆయనరాలేదేం?" అని అడిగింది తల్లి. తాయారమ్మ ఓ చిరునవ్వునిపిరి పూరుకుంది.

తాయారమ్మకు మొదటిలో అక్కడవుండడం సౌఖ్యంగానే కనిపించింది. ఆమె తలిదండ్రులు సాధువులు. తండ్రి అవధానిగారు గ్రామకరణీకం ముప్పైఅయిదు సంవత్సరాలుగా చేస్తోన్నప్పటికీ వందిని పందిగానూ, పందిని వందిగానూ మార్చే చాకచక్యం లేని కారణాన అతడు చెప్పుకోదగ్గ ఆస్తిపాస్తులేవీ సంపాదించుకోలేకపోయాడు. అయినప్పటికీ భక్తిలోటులేకుండా ఆ కుటుంబం మర్యాదగా కాలక్షేపం చేస్తోంది. ఆ వృద్ధదంపతులకు ముగ్గురు కొడుకులున్నప్పటికీ తాయారమ్మ ఒక్కతే ఆడపిల్ల కావడంచేత ఆమె మీద మమకారంజాస్తి. ఆమె అన్న-తనభర్తలూగానే-ఒకవీధిబడి పెట్టుకుని కాలక్షేపంచేస్తున్నాడు. ఆమెయిద్దరు తమ్ములూ పట్టణంలో ఒకడు హైస్కూలులోనూ మరొకడు కాలేజీలోనూ చదువుకుంటున్నారు. గ్రామానికంతటికీ అది ఒక్కటే బ్రాహ్మణకుటుంబం. కనుక గ్రామస్థులందరూ వాళ్లకు చేదోడువాదోడుగా వుంటున్నారు. వాళ్లది పరువు ప్రతిష్ఠలు కల కుటుంబం!

ప్రపంచంలో అంతా మంచికాని, అంతా చెడుకుకాని అయిన వస్తువంటూ వుండేదు. చీకటిలో వెలుతురుకూడావుండాలి. లేకపోతే 'ఇది చీకటి' అని గుర్తించడం ఎట్లా? అలాగే వెలుతురులో కూడా చీకటిఅనేది వుండాలి. లేకపోతే, దీపం తాలూకు కిరణాలు ఎలా ప్రసరించగలుగుతున్నాయి?

తాయారమ్మ అన్న వాసుదేవరావుకూడా మంచివాడే! కాని అతనిభార్య లలిత పట్టణవాసి. కొద్ద చదువుకున్నమనిషి. నాజూకుగావుంటుంది. కృత్రిమవాగరికత ఆమెలో ప్రవేశ్లు పాతుకొని కూర్చుంది. 'ఈర్ష్య' ఆమె మనస్సులో బుసలు కొడుతుంటుంది. ఆమెకు తాయారమ్మ అంటే మొదటిలో సంతోషంకలిగేది కాని, ఆమె ఎప్పటికీ భర్తవద్దకు వెళ్లకుండా వారాలకొద్దీ తిష్ఠవేసుకూర్చోవడం లలితకు సహించ లేదు. పైగా, తాయారమ్మతనభర్తతో పోట్లాడి పుటింటికి వచ్చిందన్న సంగతి వాళ్లకూడా తెలిసివాయింది. దాంతో, లలిత పిల్లిమీద, ఎలుకమీదా పెట్టి తాయారమ్మ పని బాధపడేటుగా నూటిపోటిమాటలు విసురుతుండేది!

నెలలూ రోజులు గడచిపోయాయి. తాయారమ్మ మనస్సులో వింత వింత భావాలు కల్గసాగాయి. తనభర్త-ఒక వారమైనా తిరగకుండానే తనదగ్గరకు వచ్చి, క్షమార్పణ చెప్పుకుని, తనను తీసుకువెడతారని ఆమె దృఢంగా విశ్వసించింది. కాని, నెలగోజులు గడచినప్పటికీ తనభర్త రాకపోవడం సంగతి అలావుండిగా కనీసం ఒకకబురైనా చెయ్యకపోవడం ఆమెను ఆశ్చర్యపోయేటట్టుగా చేసింది. అంతటితో ఆమెలోని పౌరుషం భర్తపై కోపంగా పరిణమించింది.

ఉండి ఉండి ఆమెలోని మాతృహృదయం ఆమెమీద తిరుగుబాటు

(6-వ పేజీ చూడుడు)

ఆఫీసు కార్యకలాపాలలో నిమగ్నులైవున్న గవర్నర్ పట్టాభి సీతారామయ్యగారు.

గవర్నరు హోదాలో డాక్టర్ పట్టాభి

— వి. యస్. —

డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు నిరాడంబర జీవితానికి అలవాటుపడ్డ స్వేచ్ఛాజీవి. ఆయన గవర్నర్ హోదాలో, అధికారలాంఛనాల అవధులలో బిరిగీసుకు కూర్చోవలగటం, ఊపితీతమైన విచిత్ర విషయంగా తోస్తుంది. డాక్టర్ రాజేంద్రప్రసాద్ కూడా ఆలాంటివారే. రాష్ట్రపతి ఆయిన ఆరంభదశలో ఆయన్ను గురించికూడా యిలానే అనుకునేవాళ్ళం. కాని ఈ ప్రభుత్వ భవనంలో పాదం పెట్టిన అనంతరం, రాష్ట్రపతి హోదా కుదుటపడే విధివియమాలలో చక్కగా అర్థంకోగలిగారు. అర్థంకోగలగటమే గాక ఆహోదాకు మరింత గౌరవాన్ని చేకూర్చగలిగారు. పట్టాభిగారి విషయంకూడా అంతే. పట్టాభిగారిని లోగడ ఎరుగుదురుగదను. గవర్నర్ పదవి స్వీకరించిన తరువాత తిరిగి దర్శనంచేశాను. ఆహోదాలో అడుగుపెట్టడం వల్ల, ఆయనలో యేవిధమైన మార్పూ రాలేదు. మామూలు పట్టాభిగారూ, మామూలు సహృదయుడూ, అదే విరాడంబరత్వం. పువ్వులు పువ్వులుగా ఫలాలు ఫలాలుగానే అదేసర్వసంపాదనధారణి; వేదధారణం కూడా మార్చులేదు - అదేలాచ్చీ, కందువా, ధోవతి, షేర్వాణీలోకి మారలేదు. అధికారస్వీకరణ జరిగిన వెనువెంటనే ఆయన పత్రికా ప్రతినిధులగోష్ఠిలో గాఢపరామర్శించారు. ఆ విందులో పాల్గొని వాళ్ళతో పరిచయం చేసుకున్నారు. పత్రికా ప్రపంచంతో ఎడతెగనిబాంధవ్యంవున్న వ్యక్తిగా, పత్రికారచయితలంటే ఆయనకు స్వజనవాత్సల్యం వుండటం సహజమే.

ఆ విలేఖరుల గోష్ఠిలో పాల్గొనటానికి, ఆయన ఆ గదిలోకి అడుగుపెట్టేటప్పటికే: 'మీరేనాకంటే ఉన్నతస్థానంలో వున్నారు' అంటూ ఒక ఫలాన్ని విసిరారు. అక్కడ ఆయన కూర్చోవటానికి యేర్పాటు చేసిన సోఫాకంటే విలేఖరులు కూర్చున్న కుర్చీలు ఎత్తుగావున్నయ్. వాళ్ళతో బరోబరిగా సమానమైన ఎత్తునకూర్చోవటానికి అనువుగా, మెత్తలు తెప్పించి సోఫాఖాదీ వేయించారు. పట్టాభిగారి వ్యక్తిత్వానికి ఆహార్య ధోరణి జీవలక్షణాంటేది.

ఆనంతరం కాసేపట్లోనే విందు చేశారు. ఆ విందుకు మంత్రులు, న్యాయాధిపతులు అధికార అనధికార ప్రముఖులూ అనేకమంది హాజరైనారు. గవర్నర్ ప్రతిఒక్కర్నీ స్వయంగా పరామర్శించారు. ఆ విందులో కొంతమంది పెద్దమనుషులు ఒకచోట కూర్చుని మాట్లాడుకుంటుంటే, వాళ్ళ లోకలని ముచ్చటించటానికి తానే స్వయంగా కుర్చీ తెచ్చి వేసుకొని కూర్చోన్నారు.

మధ్యప్రదేశ్ ప్రజలను ఉద్దేశించి, ఆయన చేసిన మొదటి రేడియో ప్రసంగం విజ్ఞాన విచికలు తొణికిసలాడుతూ అశేషజనాన్నీ ఆకర్షించింది. ఆయన అధికారం స్వీకరించి ఎన్నో రోజులు కాకపోయినా, ఈ అల్పావధిలోనే ఎంతో మందికి దర్శనమిచ్చి ముచ్చటించారు. జపానుభాషా తరగతులకు, ప్రారంభోత్సవం జరిపారు; ఒక సహోదయ సభలో ప్రసంగించారు, కాంగ్రెసు సంఘంవారి సన్మానాన్ని స్వీకరించారు. పట్టాభిగారు తన ఫలాలోట్టలతో ఇక్కడి ప్రజలకందరికీ ప్రేమపాత్రుడు కాగలుగుతున్నారు. ఒక సమావేశంలో మాట్లాడుతూ: 'ఈబుష్‌పట్టులువాకు వచ్చవే. అవితోడుక్కుంటే ముసలాణ్ణయిపోయానేనిపిస్తుంది' అన్నారు.

ఒక పత్రికా విలేఖరితో; 'జాంబవంతా నమస్తే! నవచిరంజీవుల్లోని మహాత్ముడివి' అన్నారు.

మరొకపత్రికావిలేఖరితో: "నువ్వు కూడా పత్రికావిలేఖరివి కావాలనుకుంటున్నావా?-అన్నారు. 'అయ్యా నండీ' అని జవాబిచ్చింది: 'బహుళా వాళ్ళందరినీ మించినవాడివికూడానల్లే వుంది;' అన్నారు. ఆమనిషి 6 అడుగుల ఆజానుబాహుడు.

ఆయనతో 'యెవరో ఒకరు "అగ్గురు, వీరమల్లుడు-బంగారోదుంపలు' కథ చెబుతున్నారు. పట్టాభిగారు అందుకుని 'అరోజుల్లో బంగారోదుంపలున్నాయా!' అని ప్రశ్నించారు. ఆకథకుడు సమాధానం చెప్పలేదు. వెంటనే పట్టాభిగారు: 'ఈ తమిళ ఆకథ యెవరికైనా ఇప్పేటప్పుడు, -బంగారోదుంపలకు బదులు జిలేబీ చుట్టలని మార్చు' అన్నారు.

పట్టాభిగారు ఉదయం 5.-30కే నిద్రలేస్తారు. 6 గంటలయ్యేసరికే టీ తీసుకొని ఉదయంవచ్చే పత్రికలు తిరగవేస్తారు. 8 గంటలయేసరికల్లా స్నానాదికములు ముగించుకుని ఆఫీసు గదిలోకి వచ్చేస్తారు. 8-30 నుంచి 10 వరకూ ఆయనకోసం వచ్చినవారికి దర్శనమిస్తారు.

భోజనం అయిన తరవాత 10-30 నుంచి 4 గంటలవరకూ ఆఫీసు పని చూసుకుంటారు. మళ్లా 4 నుంచి 6 గంటలవరకూ చూడవచ్చినవారికి దర్శనమిస్తారు. తిరువాత కొంచెంసేపుపాయం త్రవచ్చే పత్రికలుచూసి ఆరున్నరకు షికారుకు వెడతారు. షికారునుంచితిరిగి రాగానే 8 గంటలలోగా భోజనం ముగించేసి 9 గంటలజామున చదువుకుని ఆ పైని నిద్రపోతారు. అర్థరాత్రిదాటిన అనంతరం 1 గంటకు ఒకసారి నిద్రలేచి ఒక అరటిపండు తిని మళ్లా పడుకుంటారు.

పట్టాభిగారి రాజకీయ దక్షత కన్నా గారి మంత్రివర్గానికి పెట్టనికోట కాగలదని అనుకుంటున్నారు.

రాఘవేంద్రరావు గారు ఈ రాష్ట్రంలోనే అమోఘదళను అందుకుని చరిత్రలో తన అడుగు జాడలు వదిలివెళ్లగలరు. ఈ రెండవ ఆంధ్రపుత్రుడు ఇప్పుడు ఈ రాజధానివంలో ప్రవేశించారు. అంతకంటే ఉజ్వలమైన చారిత్రక ఘట్టాలు నిర్మించగలరని విశ్వసించవచ్చు.

గవర్నరుగారి మనుమరాలు రాజేశ్వరి, మనుమని భార్య కమలాసుపర్ణ - వారిరువురు రాజభవనపు అతిథిసత్కారములను నిర్వహించుచున్నారు.

పందొమ్మిదివందల ఎనభైనాలుగు

రచయిత: జార్జి ఆర్వెల్

ఆగస్టు 3-వ తేదీనుంచీ ఆదివారం పత్రికలో వరుసగా ప్రకటన

ఈకథ 1984 లో జరిగినట్లు రచించబడింది. అనాడు ప్రపంచం అంతా మూడు గొప్ప రాజ్యాల క్రింద విభజితమై పోయి ఒకభాగం ఓషినియా అని, రెండో భాగం యురేషియా అని, మూడో భాగం ఈస్టేషియా అని పిల్వబడుతూ వుంటున్నాయి. ఇందులో ఏదో ఒక రాజ్యానికి మరో రాజ్యానికి విధిగా యుద్ధం జరుగుతూ వుంటుంది. బ్రిటన్ అప్పుడు ఈ ఓషినియాలో ఒక భాగం; ఎయిర్‌స్ట్రిప్ అని దాని పేరు. ఒకపార్టీ దాన్ని పాలిస్తున్నది. ప్రభుత్వంలో నాల్గు శాఖలు; అధికారం అంతా ఈ నాల్గుశాఖల్లోను వుండిపోతున్నది. మంత్రివర్గం ప్రేమశాఖ, మంత్రివర్గం సత్యశాఖ మంత్రివర్గం శాంతి శాఖ, మంత్రివర్గం సమృద్ధిశాఖ ఇవి ఆ నాల్గుశాఖలు. పైగా మతి కింకరులని పోలీసులు. సయూబోల్ రాజభాషగా పార్టీ శాసించింది. ఈసయూబోల్‌లో ఇంగ్లీషుభాష అంతా కొత్త రూపం పొందుతుంది. కొత్త కొత్త మాటలు పుట్టుకువచ్చాయి. దేశంలో ప్రతి ఇంట్లో, ప్రతి వీధిలో అఖరికి పాకీ దొడ్లలో గూడా సర్వ దర్శనాలని లోహపుతెరలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రతి మనిషి మాట్లాడే మాటను ఇవి గ్రహించివేస్తాయి. ప్రతిమనిషి రూపాన్ని పట్టి వేస్తాయి. ఈ విధంగా ప్రభుత్వం ప్రజలను అదుపులో వుంచుతుంది. మాట, చేత, ఆలోచన అన్నింటిని అదుపులో వుంచుతుంది. దేశం అంతటా ప్రతిచోటా పార్టీనాయకుని బొమ్మప్రదర్శిత మౌతూ వుంటుంది. ఆ నాయకుణ్ణి అంతా బడాభాయి అంటారు.

ఏవం విధమైన విచిత్రనవిధానంలో విన్‌స్టన్ స్మిత్ అనే వ్యక్తి జీవితం ఎట్లా నడిచింది చిత్రించడమే ఈ నవలలో ఇతివృత్తం. విన్‌స్టన్‌స్మిత్ పార్టి సిద్ధాంతాలను, పార్టి నియమాలనుఉల్లంఘించినవారిలో బహుశా ఆఖరివాడు. వ్యక్తి స్వాతంత్ర్యంలోను, ప్రేమ, సుఖం, దుఃఖం మొదలైన మానవీయ చిత్తవృత్తుల్లోను గట్టివిశ్వాసం వున్నమనిషి. ఏ మహాభావాలు ఈ రోజుల్లో సర్వమైన సభ్యతకు ప్రాణాధారాలైవుంటున్నాయో, అట్టి అన్నిమహాభావాలను విశ్వసించినవాడు.

జార్జి ఆర్వెల్ ఈ కథను చెప్పడంలో తన పని తనాన్నంతాచూపించాడు, మొదట అంతా ఇంద్రజాలంలాగా వుంటుంది. పోనుపోను అద్భుతంగా కన్పించే ఈ కథలంతా అమూలం నిష్ఠురమైన సత్యమై భాసిస్తుంది. విన్‌స్టన్ పార్టీపై అతని తిరుగుబాటు, తనకువలెనే తిరుగుబాటుచేసిన మరో స్త్రీ వ్యక్తి జూలియాతో అతని ప్రేమకలాపం చివరికి వారికి పట్టినగతి మనల్ని కదిపివేస్తాయి. కథని రాఘాటధాటితో కదిలి కదిలి పతాకాస్థితిని పొందుతుంది.

ఆర్వెల్ ఇంగ్లీషువాడు. సోషలిస్టు. హెగెల్ సిద్ధాంతాలు, మార్క్సుమతము వెక్కిరిస్తూ తలలువేసి, కొన్ని దేశాలలో పొందిన విపరీత రూపాన్ని తరచి, తరచి అవి ఏవిధంగా పీడివాదాలక్రింద తయారైందీ తెలుసుకొన్నవాడై, ఆ పీడివాదాలక్రింద మానవీయత ఎట్లా ధ్వంసమైపోతున్నది ఇందులో సుస్పష్టంగా నిరూపించాడు.

ఈ గ్రంథాన్ని అనువదించి వరుసగా "ఆంధ్రపత్రిక" ఆదివారం సంచికలో ఆగస్టు 3-వ తేదీనుంచి వారంవారం ప్రచురిస్తూ వుంటాము.

కాంగ్రెస్ నిబంధనల సవరణలు

త్వరలో కార్యవర్గానికి నివేదిక

న్యూఢిల్లీ, జూలై 24: కాంగ్రెసు నిబంధనావళికి సవరణలను సూచించే నిమిత్తం కార్యవర్గం నియమించిన సబ్‌కమిటీ కొన్ని సిఫార్సులను తయారుచేసింది ఈసిఫార్సులు కార్యవర్గానికి త్వరలోనే నివేదించ బడగలదని తెలుస్తున్నది. రాష్ట్రశాసన సభ్యులున్నూ పార్లమెంటు సభ్యులున్నూ ఆయా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలయొక్క అఖిలభారతకాంగ్రెసు కమిటీయొక్క దైనందిన కార్యకలాపాలలో పాల్గొనేందుకు వీలుగ ఒకపథకం తయారు చేయబడిందని తెలుస్తున్నది. పోతే కాంగ్రెసు యొక్క లక్ష్యాన్ని నిర్వచించేక్లాజులో "లోఆపరటివ్ కామన్వెల్త్" అన్న పదానికి గల అర్థాన్ని స్పష్టీకరించాలనికూడా ఈసభ్యులు సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది. ఎన్నికల గురించిన వివాదాలు, కాంగ్రెసు సభ్యుల క్రమశిక్షణ విరుద్ధమైన చర్యలు రీతినిగూర్చి విచారించడానికి అధ్యక్షుడు నియమించిన కమిటీకూడా త్వరలోనే నివేదిక సమర్పించగలదని తెలుస్తున్నది.

మనోహ్లాదమైన చల్లదనం హాయికలిగించును

బెంగాల్ కెమికల్ వారి

గోల్డెన్ అమ్లా

తలనూనె

దాని శాశ్వత, నవీన పాటిలేనిది. మస్తిష్కములకు శరీరములను పెంచుటకు ప్రశస్తమైనది.

నేటి నుండి వాడటం మొదలు పెట్టండి. పెద్ద సీసాలన్నిటి లోను దొరకును.

బెంగాల్ కెమికల్ కలకత్తా - బొంబాయి - కాన్పూర్ న్యూఢిల్లీ

ఎస్. జేయాయ్‌గాండర్ & కంపెనీ, 41, బందరువీధి, మద్రాసు.



మలేరియా

మన్యవతాన ఎదురలో ఉన్న ఏ యితర జబ్బు కన్నా మలేరియా ఎక్కువమంది మనుష్యులను చంపుతున్నది

ఈ సంవత్సరం కనీసం 30 కోట్ల ప్రజలు మలేరియాతో బాధపడుతారు, వీరిలో కనీసం 30 లక్షల మంది మరణిస్తారు.

క్వినా!

గత 130 ఏండ్లుగా మలేరియా చికిత్సకు క్వినా ముఖ్యాధారంగా ఉంది. రోజుకు 1 నుండి 1.5 గ్రెయిన్లు (10 నుండి 30 గ్రెయిన్లు) క్వినా 5 రోజులు 7 రోజులవరకు వేసినట్లయితే అది మలేరియా జ్వరాలకిచ్చే నయం చేస్తుంది.

తర్వాత, తిరిగి వచ్చే మలేరియాను పూర్తిగా నయం చేయాలంటే క్వినైన్‌కు 14 రోజుల వేసినట్లయితే ఉత్తమంగా కనిపిస్తుంది ఇది క్వినైన్ సల్ఫేట్ మెత్తటి క్విన్ పౌడర్లు మిశ్రమము. దీనిని వైద్యులు చెప్పినట్లుగా వేసికోవలెను.

దిగువమతిదారులు: మార్టిన్ & హారిస్ లిమిటెడ్ మంకురామచెట్టివీధి, మద్రాసు.

E-1.

(బహిష్కృ) ఏ హెచ్చుపనులవలన అగిపోయినను విరిపాయి పైన ఖుతు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టరు) వేసిందనో ఒక్కరోజులో తిరిగి యథాప్రకారము మొదలుపెట్టును రు 7-0-0 వంతాలు విరోదమునకు "వర్ష"శాస్త్రికరము రూ 41-ఎర్రకాలము రూ 7-8-0 వి & అలాలు 14

(ఒరుబీజము) పిల్ల కాయ వాసి. జారకాలు, ఒరుబీజము, వాకరోగము, పి. హెచ్ అలర్జీతో నెందనే నివారింపబడును మొదట్టాడు. "పాప్పి" వాప క్రిమేమే, రోవుకు రు 4. రోవికి మండు రూ 3

KAVIRAJ R N CHAKRAVARTY (A.P.) BHAWANIPORE — CALCUTTA 25.

స్టాకిస్టులు:-మెస్సర్సు మిర్జా అండ్ మిల్లర్, 157, బ్రాడ్వే, మద్రాసు.

ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్

చెల్లింపబడిన మూలధనం రు. 2 కోట్లు

నిలువ నిధి: రు. 67½ లక్షలు.

ఇండియా, పాకిస్థాన్, బర్మా, మలయా, హాంకాంగ్ లలో అన్ని ముఖ్యనగరములలో బ్రాంచీలును, ప్రపంచమంతటను ఏజన్సీ ఏర్పాట్లును కలిగి ఈ బ్యాంకు భారత దేశములోను, విదేశములలోను ఉత్తమమైన సేవచేయుటకు పూర్తి వసతులు కలిగియున్నది

హెడ్ ఆఫీసు: కలకత్తా.

INVEST IN OUR 3-YEAR Cash Certificates

A90 BC7

విరాగం

(5-వ పేజీ తరువాయి)

చేసింది. "నువ్వు స్త్రీవి కావూ? నీలో స్త్రీత్వమూ, మాతృత్వమూ లేవూ? అక్కడ వరకు నిద్రాహారాలు లేక నీ భర్త ఎలా చిక్కిపోయాడో, ఏమైపోయాడో నువ్వేమైనా కనుక్కున్నావా? బాగా పెద్దవాడు - ఏదో తంటాలుపడతాడే అనుకో! నీకిల్లలు న్నారే! పసిపిల్లలు! ఆడిల్లలేమైపోయారో, సంరక్షణచేసే దిక్కులేక ఎలాంచిక్కిపోయి కృశించిపోయారో కొంచెం వూహించుకో;" అనేది ఆమె లోని మాతృత్వం. వెంటనే ఆమె కళ్లల్లో-చిక్కిపోయి, కల్మషమైపోయిన తన భర్త, పిల్లలూ కనిపించేవాళ్ళు. దుఃఖంతో ఆమె మనస్సు ద్రవించి పోయేది.

దీంతో ఆమెలోని పోరుకుం మేలు కునేది. "వద్దు! వద్దు! నీకు నీగ్గు లేదూ! 'మీరు మీ తప్పు ఒప్పుకొని, నన్ను క్షమార్పణ వేడుకొని, తీసుకు పోతేనూ నేను పుట్టింటిలోనే వుంటాను' అని కుతంత్రపడ్డేవాళ్ళు కదూ! ఇప్పుడా పొయిచుం ఏమైంది? 'మావాడా! అఖరుకు నువ్వే లొంగి పోయావు. ఎంతగా కొయ్యలుతిరిగి పట్టినికి ఆడది ఆడదే! కడవంతటి గుమ్మడికాయ మూడాకర్తిటలకు లోకు లే!' అని నీ భర్త నిన్ను ఎత్తిపొడుపు మాట అన్నప్పుడు నువ్వా మాటలను ఎలా భరించగలవ్? పంతం అన్న తర్వాత పంతమే! 'యశోదా మృత్యు ర్వా' అన్నట్టుగా వుండాలి" అనేది ఆమెలోని పోరుకుం.

మరో పరిశోధనలోనులు గడచి పోయాయి. కాని తన భర్త రాలేదు. ఒక పుత్రసంతానమైనా బ్రాయలేదు. ఆ పూరుమండి యీ పూరుకు రోజూ ఎందరో వస్తుంటారు. కనీసం వార్తి జ్ఞానాలయినా పిలుపులైనా చెయ్యలేదు. అంతటితో ఆమె తిలిదండ్రులకు భయం వేసింది. "అమ్మాయిఅసలు అల్లుడిదగ్గరకు ఇల్లే వెళ్లి చేసి మో! మనం ఏమో యింత తిండీ, బట్టా యివ్వగలంకాని లోకం వేసే అపవాదుల్ని భరించగలమా? అతనితోం? మగరాజు! మగవాడితో ఆడదానికి పంతాలూ పొరుపాలూనా?" అని అవృద్ధ దంపతులు లోలోపల కుమిలి పోసాగారు.

తాయారమ్మ పెద్దన్న వాసుదేవరావు అభ్యుదయ భావాలుకల వ్యక్తి అతడు "అతనికి లేనిబాధ మనకేనా ఏమిటి? ఉండనీ! చిన్నప్పటినుండీ అతనికి పెంచాడా యేమిటి? రెట్టు కాయ చెట్టుకుబరువాకి ఎంతకాలమని ఆ చిన్నకుర్రాళ్లతో చేరులు కాల్చుకుంటాడోం? చూస్తుండండి! "దిపా!" అంటూ మన కాళ్ల దగ్గరకి వస్తాడు" అంటుండేవాడు. తనభిర్త తన విధానం చెల్లెలను సమర్థించడం లలితకు కష్టంగా వుండేది. తాయారమ్మ యింట్లో కూర్చుని "తిన" పంసారాన్ని పర్వ నాశనం చేసేస్తుందేమో అన్న భయం ఆమెకు పట్టుకుంది. ఇలా వుండగా—

ఒకవాడు తన భర్త పని చేసే ఎలక్ట్రిక్ స్కూలు బంట్రోతు ఒకడు లక్ష్మీపురంవచ్చి, అతనితోనిగం గా సుఖం పెట్టి, కాస్సేపు ముక్కి, మూల్గి— "ఏంచెప్పేది దొరపానమ్మ గోరూ! అయ్యగోరు మోటారు కారుకింద పడి కోయిసారు. మా కాలా పెద్దదెబ్బలు తగిలినాయి!" అనే వార్త చెప్పాడు. తాయారమ్మను పట్ట శిక్షంకాక పోయింది. ఆ మెగుండెలు ఇంచుమించుగా ఆగిపోయినంతపని జరిగింది. లోకం ఒక్క పారి గా చిమ్మచీకటి క్రమ్ముకున్నట్టు, సూర్యగోళం ఒక పారిగా లేవ తలమీద పడినట్లు ఆమె భయంతో బిగదీసుకుపోయింది. "పద! పదనాన్నా! అలా చూస్తావేమిటి? ఏరీ? ఏరీ నా పిల్లలు! అయ్యో! నా పంతం మండి పోనూ! నేను వచ్చి పోయానోయ్, దేవుడా!" అని శోకలు వేసుకుంటూ, ఒక్క క్షణంఆయినా ఆలస్యం చెయ్యకుండా తనపిల్లలను తీసుకొని నాన్నగారితోనూ, బంట్రోతుతోనూ పట్టణం వచ్చింది.

ఆ రోజు ఆదివారం. వాళ్లు మోటారులోదిగి యింటికి చేరుకునే సరికి రామం, కృష్ణుడూ వాకిట ఆడుకుంటున్నారు. ఆమె అనుకున్నట్లు వాళ్లేమీ చిక్కి పోలేదు! మామూలు గానే వున్నారు. "ఏరి? ఏరీ మీ నాన్న గారు?" అని గుండెలు బాదుకుంటూ ఆమె యింటిలోనికి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేరు. "నాన్నగారు బజారుకు వెళ్లారు" అన్నారు కుర్రాళ్లు.

"బజారుకి! బజారుకి! మోటారు క్రింద పడిపోయినమనిషి యింట్లోనే ఆస్పత్రిలోనో విశ్రాంతి తీసుకోవాలి కాని బజార్లవెంట షికార్లు తిరిగిస్తారా? అంది తాయారమ్మ. బంట్రోతు ఎక్కడికో జారుకున్నాడు.

"కారుక్రింద పడిడిమేమిటి? హాయిగావుంటేను!" అన్నారు కుర్రాళ్లు. సరిగా అదే సమయానకు దక్షిణామూర్తి ఒక చేతిలో జాడెట్ చీర, మరో చేతిలోవున్న పంచిలో ఏవేవో మిఠాయిలూ పట్టుకొచ్చాడు. మనిషి బాగానే వున్నాడు!

"నేను పసువును కాను! రాతిబొమ్మను కాను! నేనూ మనిషి కి!" అని ఉత్తరవ్రాసి, పుట్టింటికి వెళ్లిపోయిన మీ అమ్మాయి తనంతట తాను రావడం తనకు చిన్నతనం! ఏమంటారు? అయితే-'ఇప్పుడీ ఆపత్యవార్త మూలంగా తనంతట తానే వచ్చిందికదా!' అని మీరనవచ్చు. తనంతటతానే వచ్చినప్పటికీ- తాను లొంగిపోయి రాలేదు. మోటారు ప్రమాదంలో కాళ్లు చేరులు పోగొట్టుకున్న తనభర్తను పరామర్శించడానికి మాత్రమే వచ్చింది!" అన్నాడు దక్షిణామూర్తి.

అవధానిగారు నవ్వి "ఎంత అల్లిలు మగాళ్లయినా యిలాంటి అపూయిత్యం చేయకు వాయనా!" అన్నారు.

"అల్లిలమో! ఫిలమో! నాకు తెలీదు. ఎంతకాలమని హోటలు మెతుకులు తిన గలను? మీ అమ్మాయి ధోరణిచూస్తే 'యశోదా మృత్యుర్వా' అని పట్టు పట్టుకొని కూర్చుందాయేమో! పోనీ నాకు పంటా గింటా తెలిసి ఛస్తుందా? యేమన్నానా? ఒకవిధంగా చూస్తే నేనూ లొంగిపోయినట్లే!" అన్నాడు దక్షిణామూర్తి.

కోపంతో విరుకుకపోయిన తాయారమ్మ పెదవులమీద విర్యుద్వేగంతో ప్రగుణించిన చిరునవ్వును చూచిన దక్షిణామూర్తి- శోధనపు పెళ్ళికొడుకు మోస్తరుగా సిగ్గుతో, ఆనందంతో ఉహాలోకాలలో కొంతసేపు తేలి పోయాడు!

అవధానిగారు నవ్వుతూ కోపంతో పెదవులు బిగించి విసురుగా ముఖం అవతలప్రక్కకు తిప్పకుండి తాయారమ్మ.

ఇదేమిటోయ్! మోటారుకారు ప్రమాదానికి పథ్యపు వస్తువులా ఏమిటి?" అన్నారు నవ్వుతో అవధానిగారు.

"లేదు మామయ్యా! ఎన్నాళ్లో ఆలోచించి ఆలోచించి బ్రహ్మాండమైన ఎత్తైత్తాను. నా అంతట నేను వెళ్లి మీ అమ్మాయి కాళ్లుపట్టుకోవడం వాళ్ళకు న్యూనత. ఎంతకాదన్నా మగవాళ్ళి కదా! ఇన్ని ప్రగల్భాలు పలికి— పోయాడు!

రాష్ట్రనిర్మాణసమస్య

శ్రీ మల్లెల శ్రీరామమూర్తి

సుబ్బారావు, తెన్నేటి విశ్వనాథం, కొండా రాసుమూర్తి, పి. తిమ్మారెడ్డి ప్రభృతులేగాక, పలువురు జిల్లాబోర్డు అధ్యక్షులు, మున్సిపాలిటీలఅధ్యక్షులు హాజరైనారు. హాజరైన రాష్ట్ర కాంగ్రెసు సంఘపత్యుల సంఖ్య 172 కుంది. ప్రముఖులలో ఒక్క డా॥ పట్టాభిగారుమాత్రం అరాసు రాలేదు. ఆనాటి తీర్మానంమీద తీవ్రచర్చలు జరిగినవి. తీర్మానాన్ని తయారుచేసిన వారిలో ప్రకాశం, రంగా, వేంకటరావు, కాళేశ్వరరావు ప్రభృతులున్నారు. మద్రాసు నగరమును గురించి పట్టుదలగల ఆంధ్రులనీ మద్రాసులో ఆంధ్రులకు అసంతృప్తియనీ, కోటిరెడ్డి, రామకృష్ణంరాజుగార్లు పదేపదే ప్రతిపాదించినదూ, తుపసంహరించుకొని, ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదింపచేశారు. ఆ తీర్మానం పదూ పేశం ఛిన్నాభిన్నం అయిపోతుందని చాలామంది ఆశించారు, గాని చివరకు అందరూ పక్షత్రోవకు కాకలిగి, తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు- ఆ తీర్మానంలో ప్రధానంగా మద్రాసును గురించి పాడు కాంగ్రెస్ అధ్యక్షులుగా డా॥ పట్టాభిగారు న్యాయక్రమయి పేరకపక్ష వ్యాఖ్యాన్యాన్ని పురస్కరించుకుని పాటి తీర్మానం అంగీకరింపబడ్డది— 11-11-49 నాటి ఏకగ్రీవ తీర్మానాన్ని బట్టి మద్రాసుపై ఆంధ్రులు తమకు గల హక్కులను వదలకోవాల్సి రావి స్పష్టపడుతున్నది. ప్రకాశం పంతులుగారి ఆ తీర్మానాన్ని ఉపపాదించారు గనుక పాటుకూడా అంగీకరించారని స్పష్టం గ కా— 1949 సెప్టెంబరులో ధాలు కమిషను వారు విచారణకై మద్రాసు వచ్చిన ప్పుడు ఆంధ్రనాయకులు ప్రకాశం, టంబూరి, రంగా, అనంతశయనం, కోటిరెడ్డి కొండా రామమూర్తి ప్రభృతులంతా హక్కుల్ను చెప్పారు. ఆ విచారణలో మద్రాసును గురించి ఆంధ్ర నాయకులు భిన్నాభిన్నంగా అభిప్రాయాలిచ్చారు. కచ్చితంగా మద్రాసు ఆంధ్రులదేనని ఆంధ్రనాయకులు చెప్పలేక, మద్రాసు నగరాన్ని ఉమ్మడిగా తమిళాంధ్రులకు కుదుమని కొందరు, మద్రాసుకు ప్రత్యేకరాష్ట్రంగా చేయమని మరి కొందరూ చీఫ్ కమిషనరు ప్రాబిన్సని కొందరు సూచించారు. తమిళనాయకులు ఏకగ్రీవంగా మద్రాసు తమిళులకు రావాలని చెప్పేశారు. కమిషను అధ్యక్షుడైన ధాసుగారప్పుడే యీ విషయాన్ని కనిపెట్టి ప్రశ్నించాడు. కాని ఖచితమే మద్రాసుపై అంధ్రులు హక్కు వదులుకోవాలని దారుకమిటీవారు రిపోర్టులో వ్రాయడం, తర్వాత జె.పి. రిపోర్టులో ఉటంకించడం, ఆ మేరకు కాంగ్రెసు కార్యవర్గం ఆంధ్రులు మద్రాసుపై హక్కుల్ను వదలుకోవాలని తీర్మానించడం జరిగిందనేది నిజం జ్ఞాపకముంచుకోవాలి. ఇప్పుడు మద్రాసు కోసం గగ్గోలు చేస్తున్న నాయకులు ఆ నాడు ఏకగ్రీవంగా ధాసుకమిషను ముందిరయిచ్చిన సాక్ష్యంలో ఖచ్చితంగా (అరవలు చెప్పినట్లు) మద్రాసు ఆంధ్రులదేనని, ఆంధ్రరాష్ట్రంలో చేర్చితీరాలని చెప్పినట్లయితే పరిస్థితులు వేరే విధంగా ఉండేవేమో. అవసరం వచ్చినప్పుడు కలవక త్రోసివేయగా ఏన్నాళ్ళి ప్రాయాలు చలిబుద్ధుకోవడం ఆంధ్రనాయకులకు పరిపాటయిపోయింది. ఆంధ్రులు అనేకత్యాన్ని ఆధారం చేసుకుని తమకు పోదరులు యిష్టం వచ్చినట్లు ప్రసంగించడం జరుగుతున్నది— ఇప్పటికైనా ఆంధ్ర నాయకులు వక్రమార్గానికి కాగలిగితే ఆంధ్రదేశానికి భవిష్యత్తు ఉంటుంది—

1949 నవంబరు 11 తీర్మానంలో మద్రాసు నగరంమీద హక్కులను వదలుకుంటూ (జె. వి. పి. రిపోర్టును విస్పందేహంగా బహుశోసుమా అనే మాటలు) తీర్మానించినా, మద్రాసు నగర భవిష్యత్తును గురించి, ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని నగరం ఏర్పడే వరకూ మద్రాసు నగరమే ఆంధ్ర రాజధానికి నగరంగా ఉండాలనికూడా తీర్మానించబడింది- దాన్ని ఆధారంగా తీసుకొని ఆంధ్ర నాయకులు అందరూ ఏకగ్రీవంగా కృషి చేయడానికి ఇప్పుడు అవకాశం లేకపోలేదు—

1949 నవంబరు 11 నాటి తీర్మానమును యిప్పటికీ అందరూ అంగీకరిస్తున్నారని చెప్పవచ్చును. స్వామి సీతారాంగారి మొదటి ఉపవాస సందర్భంలో రంగాగారు ప్రకటన చేస్తూ 1949 నవంబరు (ఆంధ్ర కాంగ్రెసు) నాటి తీర్మానానికి తాము కట్టుబడివున్నామనీ, దానికంటూ తలో ఒగ్గాలనీ ప్రకటించారు. ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ 1949 నవంబరు 11 తీర్మానాన్ని పెట్టూరు లోనూ, యీ మధ్య 7-వ తేదీన కాకినాడలోనూ ధృవపరుస్తూ, ఆ తీర్మానం మేరకు రాష్ట్రాన్ని ఏర్పరచమని తీర్మానించింది నీలం సంజీవరెడ్డిగారు (1948 సెప్టెంబరు) రాయలసీమ మహాసభాధ్యక్షులు హోదాలో రాయలసీమ విషయం ఖండితంగా తేల్చాలనీ, శ్రీబాగ్ ఒడంబడికను ఆంధ్రరాష్ట్ర చట్టంలో యిమడ్చాలనీ, ధాసుకమిషనుకు సాక్ష్యం యిచ్చారు ఇప్పుడు సంజీవరెడ్డిగారు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు హోదాలో మద్రాసుపై ఆంధ్రులు హక్కు వదలుకోవాలనీ, 1949 నవంబరు 11 తీర్మానం ప్రకారం రాష్ట్రం ఏర్పరచాలనీ, పదేపదే ప్రకటనలు యిస్తున్నారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు 1949 నవంబరు 11 తీర్మానంలో, జె. వి. పి. రిపోర్టును అంగీకరిస్తూ, మదరాసునగర భవిష్యత్తునుగురించి, తాత్కాలికంగా ఆంధ్ర రాజధాని నగరంగా మదరాసు ఉండాలనీ, ప్రోని ఉన్నదనే విషయం సంజీవరెడ్డిగారికి జ్ఞాపకం ఉన్నదని తలుస్తాను-ఆ తీర్మానాన్ని బలపరచే సంజీవరెడ్డిగారు పై రెండు విషయాల అమలును కూర్చి కూడా ఆలోచించవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాను—

అల్లాగే—

ప్రకాశం పంతులుగారు తొమంగీకరించిన 1949 నవంబరు 11 తీర్మానంలో జె. వి. పి. రిపోర్టును విస్పందేహంగా (చెన్నపురిపై హక్కును వదలుకుంటు) ఒప్పుకుంటున్నామనే మాటలు న్నాయని గమనించవలసియున్నది—

పటేలుగారి లేఖను ప్రకటిస్తూ ప్రకాశంగారిచ్చిన స్టేటుమెంటులో (1952 నవంబరు 15 ఆంధ్రపత్రిక ఆ తీర్మాన ప్రసక్తి లేచ్చారు—

డా॥ పట్టాభిగారు ఆంధ్రులు మదరాసుపై హక్కు వదలుకోవాలని ఎన్నడో స్పష్టం చేశారు—

తమిళ కమ్యూనిస్టు పార్టీవారు మదరాసు నగరం తమిళరాష్ట్రంలో చేరాలని చాలాకాలం క్రితమే స్పష్టంగా తీర్మానం చేశారు. ఆ నిర్ణయాన్ని ఆంధ్రకమ్యూనిస్టుపార్టీవారు అంగీకరించామని విస్పష్టంగా ప్రకటించి కూడా చాలాకాలమైనది.

రాయలసీమ మహాసభ పూర్వాధ్యక్షులైన సంజీవరెడ్డిగారు మద్రాసుపై ఆంధ్రులు హక్కును వదలుకోవాలని చాలాసార్లు ప్రకటించారు. ఆంధ్ర మహాసభ కూడా మద్రాసుపై ఆంధ్రులు హక్కులు వదలుకోవడానికి అంగీకరించి తీర్మానించింది. దీన్నిబట్టి ఇప్పుడు కృషికుపార్టీకి చెందినవరంగా, ప్రజాపార్టీకి చెందిన ప్రకాశంపంతులు, కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటి, ఆంధ్రమహాసభ, ఆంధ్రకాంగ్రెస్ నాయకులు, భారత కాంగ్రెసు మహాసభ అధ్యక్షులు మద్రాసుపై హక్కు వదలుకోవాలనే విషయంలో ఏకాభిప్రాయంగా అంగీకరించారని స్పష్టంగదా!

ఇప్పుడు వీరిలో వక్క ప్రకాశంగారి అభ్యంతరం మద్రాసునగర భవిష్యత్తును గురించీ, ఆంధ్రులకు రావలసిన పరిహారాన్ని గురించీ, ఆంధ్రరాజధాని నగరంగా తాత్కాలికంగా మద్రాసీఉండాలనీ, కనిపడుతున్నది.

ఇటీవల పట్టాభిగారు చేసిన ప్రకటనమ బట్టి మద్రాసు తాత్కాలికంగా ఆంధ్రరాజధాని నగరంగా వుండే విషయంలో తమిళులు అభ్యంతర పెట్టడంలో సబబు లేదని వ్యక్తీకరించారు.

ఇంత విపులంగా యెందుకు వ్రాయవలసి వచ్చిందంటే—

అతి ముఖ్యమైన మద్రాసుపై ఆంధ్రులు హక్కు వదలుకునే విషయం స్పష్టంగా అంగీకరించిన ఆంధ్ర నాయకులు, స్వల్ప విషయాలపట్ల ఏకగ్రీవాభిప్రాయానికి రాలేకపోవడం దురదృష్టమని చెప్పడానికేనని మనవి చేస్తున్నాను.

ఏకసారి అంగీకరించిన విషయాన్ని తిరస్కరించడంవల్ల ఫలితంలేకపోగా, కాలహరణం కావడమేగాక, అనేక నూతన సమస్య లుత్పన్నం కావడం సంభవించుచున్నది. పోతే స్వామి సీతారాంగారు రాష్ట్రంకోసం ఇప్పటికి రెండుసార్లు ఉపవాసం చేశారు. స్వామిజీ మొదటి ఉపవాసంనాటికి ఎన్నికలు ముందు జరుగనున్నవి కాబట్టి కాంగ్రెసుతరపు పక్షాలవారంతా స్వామిజీచుట్టూ చేరారు. వారి దీక్షను బలపరచారు. సత్యాగ్రహం చేస్తామన్నారు. కొందరు తెను పదవులకు (మునిసిపల్ అధ్యక్షులతి వంటివి) రాజీనామా యిచ్చామని ఆ కాగితాలు స్వామిజీ చేతిలో ఉంచారు. దేశంలో రక్తపాతి వాతావరణం పుట్టాహోద్రేకాలు జెల్లివిరిశాయి. ఆంధ్రదేశం మాగిపోయింది. స్వామిజీ ఆ నాడు పుపవాసదీక్ష విరమించి, సత్యాగ్రహం సాగించి ఉంటే ఆంధ్రరాష్ట్ర ప్రకటన జరిగి ఉండేదని చాలా మంది నమ్మకం. స్వామిజీ హఠాత్తుగా విశోభాభావే లేఖలో పుపవాసదీక్ష విరమించారు. దేశంలో వచ్చిన ఉద్రేకం అణగారిపోయింది. ఉత్సాహం చల్లపడింది. తర్వాత ఎన్నికలు జరిగాయి ఫలితాలు అందరికీ తెలిసిన వేగదా. తర్వాత స్వామిజీ ఆంధ్రరాష్ట్ర ఉద్యమార్థంఘానికి పూనుకుంటే, ఎన్నికలయిందు వారి చిట్టూ చేసిన ఏపార్టీ కూడా వారికెంతో చేరలేదు. రాజీనామాలిచ్చిన వారొక్కరూ స్వామిజీకి పలుకలేదు, కాంగ్రెసు వాదులైన వారంతా మొదటినుంచి స్వామిజీ ఉద్యమానికి దూరంగానే వున్నారు. ఏరాజకీయకక్షా స్వామిజీ బలపరచ వందువల్ల స్వామిజీ ఉద్యమం కుంటుబడింది తిరిగి స్వామిజీ రెండవసారి ఢిల్లీలో ఉపవాస దీక్ష ప్రారంభించారు మనుకటి కుంటూరు ఉపవాసదీక్షకు వాటి చలనం లేకుండా లేకపోగా, చల్లబడిపోయింది. రావలసిన సమాధానం స్వామిజీకి రాలేదు. ఈసారి స్వామిజీ నియమిత రోజులే ఉపవాసదీక్ష వహించడం ముదావహం. భగవదనుగ్రహం వల్ల స్వామిజీ దీక్షభంగం మునిసి ఆరోగ్యంగా ఉన్నందులకు సంతోషం.

స్వామిజీకి కూడా ఆంధ్రరాష్ట్ర పరిహారం విషయంలో నిర్దుష్టమైన అభిప్రాయం లేదేమో నపిపిస్తున్నది. మద్రాసును గురించి వారు సూచించే విషయం సందిగ్ధంగా ఉంటున్నది గాని స్పష్టంగా లేదు.

కర్తవ్యపాన మేమిటంటే? ఆంధ్రనాయకులకు ఏకాభిప్రాయం కుదిరిన మద్రాసునగర విషయమును ప్రారంభంగా తీసుకొని, (1) మద్రాసునగర భవితవ్యాన్ని గురించి (2) ఆంధ్రులకు రావలసిన పరిహారాన్ని గురించి (3) ఆంధ్రరాష్ట్రానికి తాత్కాలిక రాజధాని నగరంగా కొన్నాళ్లకు తరకు మద్రాసు ఉండాలనే విషయాలమీద ఆంధ్రనాయకులు ఐక్యభావానికి రావడానికి ఇప్పుడు కృషి జరుగవలసియున్నది.

తత్కృషికి ఎవ్వరైనా పూనుకోవచ్చును. ముఖ్యంగా ఏపక్షానికి చెందకుండా ఆంధ్రరాష్ట్రం కోసం తపస్సు చేస్తున్న స్వామిజీ యీకార్యక్రమానికి పూనుకోవడం ఉత్తమోత్తమంగా ఉంటుంది. లేదా అన్ని రాజకీయ పక్షాలవారున్ను ఆంధ్రమహాసభవారు పూనుకోవచ్చు

లేదా 1949 నవంబరు 11 తీర్మానానికి కారకులైన డా॥ పట్టాభిగారు ప్రయత్నించవచ్చు.

ఈకృషిలో రిపబ్లికు ఉపాధ్యక్షులు రాధాకృష్ణయ్య, పార్లమెంటు డిప్యూటీ స్పీకరు అనంతశయనం, కేంద్రమంత్రి గిరిగార్ల సహాయ సలహాలను పొంది కృషి చేస్తే మనకృషి ఫలిస్తుంది—అన్నిటికంటె ముఖ్యంగా— ఇప్పటి రాజ్యాంగ రీత్యా నూతన రాష్ట్రం ఏర్పడడానికి గల చట్టసంబంధమైన చిక్కులను కూడా మనం చూచుకొని కృషి చేయాలి. ఇది చాలా అవసరం. ఇదిలాగుకు ఎంతకృషి జరిగినా, శాసనసభలు ఆమోదించినా, ఇప్పటిరాజ్యాంగ రీత్యా జరుగ వలసిన తంతు అంతా జరిగితీరాలి—

ఇంత రభస ముందు పెట్టుకొని, రాష్ట్రాన్ని అనుభవించవలసిన ఆంధ్రులలో నే ఏకాభిప్రాయం లేక, అందరూ తలాపక్క మూలా కూర్చుని, వకరినొకరు విమర్శించుకుంటూ, వారు ప్రధాని అవుతారని వీరూ, వీరవుతారని వారూ, మీనామేషాలు లెక్కపెట్టుతూ, విమర్శే ప్రధానంగా పెట్టుకుంటే తేలేసమస్య కాదిది. సమస్యను పరిష్కరించుకో దలచుకున్నప్పుడు అందరూ తలాకాస్తా త్రికిందికి దిగాలి. అప్పుడే కార్యసాధన కొక్కలుకుంది. ఇప్పటి శ్రీ బి. యస్. మూర్తి ప్రభృతులు నెహ్రూకు జాబు వ్రాశారనీ, తీరా నెహ్రూగారు పిలిచేసరికి వీరు గైరు హాజరయ్యారనీ పత్రికలలోప్రకటింప బడింది. ఇట్టి చర్యలవల్ల ఆంగ్రులు అపహాస్యం కావడమే సంభవిస్తుంది. దీక్ష పట్టుదలలకు రాజనీతి కూడ తోడైనానాడే కార్యసాఫల్యం అవుతుంది. రాజనీతి లేని పట్టుదల మూర్ఖత్వమే కాగలదు.

ఆంధ్ర నాయకు లిట్లు చేయగల్గిన వారు నెహ్రూ అంగీకరించియేయేయను తిమిళులు దీనిని కాదన పాహించ జాలరు. పమైక్యమయిన ఆంధ్రులు ఏకనిర్ణయాన్ని నెహ్రూ ప్రభుత్వం తిరస్కరించ గల్గినా నాడు మహోద్యమాన్ని లేవతీయ వచ్చు. ఇంట గెలిచి గదా రచ్చగెల్వమని పెద్దల వచనము- ఆంధ్ర నాయకులు, రాష్ట్రోద్యమాభిమానులు స్తితిగతుల వలనాహన చేసుకొని, యీ సమయమున రాష్ట్ర పాగవకు కృషిని ఎక్కడ ప్రారంభించవలెనో గమనించి, వికమార్యముతో కృషి చేసి రాష్ట్రమును సాధించుకొనవలసి యున్నది మనలోక గమ్యస్థానములేక, రాజమార్గము లేక, యితరుల మీద విమర్శించుట రాజనీతి కాదని స్పష్టపడుచున్నది. ఆంధ్రైక్యతకు మీద నే ఆంధ్రరాష్ట్ర నిర్మాణ మాధారపడి యున్నదని మనవి చేస్తున్నాను.

పంచాంగములు

శ్రీ రావినూతల ఆంజనేయులు

జూలై 27-వ తేదీ మొదలు ఆగస్టు 2 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి శుక్రులు (కటకం) కుజుడు (తులు) బుధుడు (సింహం) గురువు (మేషం) శని (కన్య) రాహువు (మకరం) చంద్రుడు కన్య, తులు, వృశ్చిక ధనుస్సుల్లో.

రాశ్యంతర గ్రహయోగములు

27 కుజ శుక్ర (కేంద్రం) 30 బుధ (వక్రారంభం) 31 గురు శుక్ర (కేంద్రం) 2 రవి శని (దిశేకాదశం)

మార్కెటు మార్పులు

వాటాలూ వెండిబంగారాలూ గమనించి 28 తేదీనుండి 29 బాధింపొంది మరల 30 హెచ్చుదలనుగమనించి వాయిదా అమ్మి 1 కొనండి నూనెలూ వేరుశెనగలూ అవిశలూ ఆముదాలూ తేజీలో యుంటవి.

శుభ ముహూర్తములు

2 వ తేదీ శని రాత్రి 6 గంటలకు ద్వాదశీతిథి మూలా నక్షత్రయుక్త మిథునలగ్నమునే వివాహమునకు శుభకరమైనది.

మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వ పాదం)

ఈ వారంలో ముఖ్యగ్రహ సంచారం మిశ్రమ ఫలితాలను కలిగిస్తుంది. మనస్సునకు తొందరనుకలిగించే ఆలోచనలు తొలగుతవి. మీ ఖర్చులకు అర్థం యుండదు. లాభంలేని వ్యవహారాల్లో ప్రవేశిస్తారు. వాతావరణ పరిస్థితులు బాగా యుండకపోవడంవల్ల తీర్థయాత్రలు సరిగా పనిచేయక అశక్తం, బద్ధకం మొదలైన అనారోగ్యాలకు కారణం కావచ్చు. స్త్రీకుటుంబీకులకూ లాభకరంగా యుంటవి.

వృషభం (కృత్తిక, 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో ముఖ్య గ్రహసంచారం (శని-గురువులు తప్ప) మీకు అనుకూలంగా యుంటుంది. పలుసు యుంచేటప్పుడే అనేకక్కగా చూచుకొనడం అవసరం. వ్యాపార స్త్రీకుటుంబీకులకు లాభకరంగా యుంటవి. గౌరవస్థులను చూడవలంవల్ల వెనుకబడిన కార్యాలు చక్కబడుతవి. చిక్కులు కొంతవరకు పరిష్కరించుకొనగలుగుతారు. ఆరోగ్యం గతివారంలోకన్నా మేలుగా యుంటుంది. ప్రయాణానికి నూతన యత్నానికి పెట్టుబడులకు 29 నుండి క్రమేణా అనుకూలత కలుగుతుంది.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో శుభబలం (గురు శుక్రులు) అనుకూలంగా యుండడం వల్ల శుభపుణ్య కార్యప్రయత్నాలకు సుముఖంగా యుంటవి. వ్యాపార వృత్తుల్లో జాగ్రత్త అవసరం. పెట్టుబడులూ స్త్రీకుటుంబీకులకూ బలం. ఇతరులవల్ల కొంతలనిక వ్యవహారాలను మధ్యవర్తుల ద్వారా జరుపుకొనడం మంచిది. కనిపుణులు అనుకూలంగా లేకపోవ